


షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152








సంపుటి : 3 సంచిక : 60 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 03 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 60 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Tuesday 03 March 2026 PAGES : 8 PRICE : 3/-


# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే



**ప్రజల్లో ప్రభుత్వ పనితీరుపై 80-90 శాతం సంతృప్తి ఉండాలన్న సీఎం**
**దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు**
**రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్స్ మరమ్మతులకు ఆదేశం**
**బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన**
**రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)**

రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ▶మిగతా 2లో

# పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

**భారత్ ఎప్పుడూ శాంతికి కట్టుబడి ఉంటుందన్న మోదీ**
**దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది మన దేశ విధానమని వ్యాఖ్య**
**పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 03)**



పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల ▶మిగతా 2లో

## కార్నీ పర్యటన వేళ.. భారత్-కెనడా మధ్య యురేనియం డీల్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 03)**

భారత్-కెనడా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. సోమవారం 2.6 బిలియన్ డాలర్ల విలువైన యురేనియం సరఫరా ఒప్పందం మీద రెండుదేశాలు సంతకాలు చేశాయి. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అంగీకారం కుదిరింది. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని



నరేంద్రమోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో పౌర అణుఇంధన కార్యక్రమానికి నిరంతరాయ సరఫరాను కొనసాగించడమే ఈ డీల్ ఉద్దేశం. చిన్న రియాక్టర్లు, అధునాతన రియాక్టర్లపై కలిసి పనిచేయనున్నామని మోదీ తెలిపారు అలాగే 2026 చివరినాటికి సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై కొలిక్కి రావాలని రెండు దేశాలు ▶మిగతా 2లో

## మోదీ విదేశాంగ విధానం డొల్లతనం బయటపడింది: కాంగ్రెస్ ఫైర్

**పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల వేళ కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు**
**స్వయం ప్రకటిత విశ్వగురు విదేశాంగ విధానం విఫలమైందన్న జైరాం రమేశ్**


**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 03)**



పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం, పనితీరు వల్ల దేశం భారీ మూల్యం చెల్లించుకుంటోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైందని, దీని డొల్లతనం ఇప్పుడు బయటపడిందని ఆయన ఎక్స్ వేదికగా విమర్శించారు. ▶మిగతా 2లో

## ఇరాన్‌పై యుద్ధం... ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

**ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు**
**దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి**
**కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం**
**ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు**



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 03)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మధ్యప్రాచ్యం ఒక్కసారిగా భగ్గుమంది. ఇరాన్‌లో పాలన మార్పు లక్ష్యంగా ఆ దేశంపై భారీ సైనిక దాడులకు ట్రంప్ ఆదేశించారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన ఈ భీకర దాడుల్లో ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా పలువురు ఉన్నతాధికారులు మరణించారు. ఈ పరిణామంతో ఆగ్రహించిన ఇరాన్ తక్షణమే ప్రతీకార దాడులకు దిగడంతో మధ్యప్రాచ్యంలో పూర్తిస్థాయి యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ దాడుల్లో ఇప్పటికే ముగ్గురు అమెరికా సైనికులు మరణించినట్లు సమాచారం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అయితే, ఈ దాడుల కోసం అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్ అనుమతి తీసుకోకపోవడం అమెరికాలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. డెమోక్రాట్లతో పాటు సొంత రిపబ్లికన్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు కూడా ట్రంప్ చర్యను తీవ్రంగా ▶మిగతా 2లో

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి: జగన్

**యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన**
**విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు**
**కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచన**
**బాధితుల కోసం కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)**

మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ▶మిగతా 2లో

## ఖమేనీని పొగిడి.. మోదీని ఇరుకునపెట్టిన శివసేన

**ఇరాన్ అధినేత ఖమేనీని నిజమైన నాయకుడిగా అభివర్ణించిన శివసేన (యూబీటీ)**
**అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఆయన అమరుడయ్యారని పేర్కొన్న సామ్నా పత్రిక**
**ట్రంప్, నెతన్యాహులకు ప్రధాని మోదీ లొంగిపోయారని తీవ్ర విమర్శ**
**ఇరాన్ విషయంలో భారత్ మౌనం వహించడంపై ప్రశ్నల వర్షం**


**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 03)**



శివసేన (యూబీటీ) వర్గం తమ అధికారిక పత్రిక 'సామ్నా'లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీని ఒక నిజమైన దేశభక్తుడిగా అభివర్ణిస్తూ, భారత నాయకత్వ వైఖరిని పరోక్షంగా తప్పుబట్టింది. నిజమైన నాయకుడు ఎన్నటికీ శత్రువులకు లొంగిపోడని, యుద్ధ సమయంలో ధైర్యంగా నిలబడతాడని ఖమేనీని ఉదాహరణగా చూపింది. ఖమేనీ ఏ శక్తికీ తలవంచకుండా, ప్రాణాలను కాపాడుకోవడానికి దేశం విడిచి పారిపోలేదని లేదా బంకర్లలో దాక్కోలేదని సామ్నా సంపాదకీయం ప్రశంసించింది. ప్రపంచ శక్తులతో పోరాడుతూ ▶మిగతా 2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)**



నెల్లూరు జిల్లా సంగంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాకపోవడం, నిల్వ చేయలేక ఇబ్బందులు పడటం అనేకసార్లు చూశానని, రైతు కంట కన్నీరు చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. "గత ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకున్న పాపాన పోలేదు. అటువంటి దయనీయ పరిస్థితులు రానివ్వకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ▶మిగతా 2లో

## నిరాధార ఆరోపణలు కాకాణికి పరిపాటే: సోమిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 03)**



మాజీ మంత్రి కాకాణి తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నెల్లూరులో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాకాణి గోవర్ధన్‌రెడ్డిది కాకిగోల అని విమర్శించారు. నిద్రపట్టక పిచ్చి కూతలు కూస్తున్నారని ఎద్దేవా చేశారు. "కాకాణి మంత్రిగా సంపాదించిన అక్రమ సంపాదనను బయటపెట్టాను. బండేపల్లి భూముల విషయంలో తహసీల్దార్ల నుంచి ఆర్డీవో వరకు 'సుడా'కి అలర్ట్ చేస్తూ ఆదేశాలిచ్చారు. అనుచరులు దోపిడీ చేస్తుంటే వాళ్లకి కాకాణి మద్దతు తెలిపారు. మొదటి నుంచి నిరాధార ఆరోపణలు చేయడం ఆయనకు పరిపాటిగా మారింది" అని సోమిరెడ్డి విమర్శించారు.

## విద్యార్థులకు అభ్యసన సామాగ్రి అందజేత



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, మార్చి 02)

కారంచేడు మండలం కుంకలమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అభ్యసన సామాగ్రి అందించారు. రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు మాట్లాడుతూ విద్య, ఆరోగ్య అభివృద్ధి కోసం రోటరీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మెరుగైన మార్కులు సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పూడి బాల ప్రసాద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కొమ్మనబోయిన పిచ్చయ్య, రోటరీ సభ్యుడు, సీనియర్ ఉపాధ్యాయుడు లక్కింశెట్టి లక్ష్మణరావు, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బెల్లంకొండ జయలక్ష్మి జన్మదిన వేడుకలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 02)

పొదిలి పట్టణంలో బెల్లంకొండ విజయలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకుని బెల్లంకొండ నగర్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వి నిషిధరాజ్, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసులు చరవాణి ద్వారా శుభాకాంక్షలు సందేశం పంపించారు. అదే విధంగా మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకట్‌రెడ్డి, పొదిలి ఎఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సా, మాదిరెడ్డిపాలెం కో ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా బిజెపి మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాషా, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, వీరిశెట్టి విద్యాసంస్థల కరెస్పాండెంట్స్ బెల్లంకొండ శ్రీనివాసరావు, ముద్దుల శ్రీనివాసులు, స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, జిల్లా విద్యాసంస్థల అధినేతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రత్యక్షంగాను, పరోక్షంగా (సందేశంతో) చరవాణి ద్వారా బెల్లంకొండ విజయలక్ష్మి కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి, విద్యా, సామాజిక రంగాలలో సమాజానికి మరింత సేవలు అందించడానికి ఉన్నత అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. బెల్లంకొండ (బిట్స్), వీరిశెట్టి విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి బెల్లంకొండ విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

జడ్జి బి రూపశ్రీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 02)

మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలాత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కేసులను పరిష్కరించుకునే విధంగా పోలీస్ వారు కృషి చేయాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రజల్లో 90 శాతం సంతృప్తి ఉండాల్సిందే

ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజారవాణాపై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఖమేనీని పొగిడి.. మోదీని ఇరుకునపెట్టిన శివసేన

ఇరాన్ కోసం ఆయన అమరుడయ్యారని పేర్కొంది. "దేశం కోసం ప్రాణత్యాగం చేస్తానని చెప్పిన ఒక బాలుడితో, 'నాయనా, ముందు చదువుకో, శాస్త్రవేత్త అవ్వు. అవసరమైనప్పుడు దేశం కోసం మనమందరం ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం' అని ఖమేనీ చెప్పిన మాటలను ఆయన నిజం చేసి చూపారు" అని శివసేన గుర్తుచేసింది.

అమెరికా, ఇజ్రాయెల్ కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నాయని, ఇది మానవత్వానికే ప్రమాదకరమని సామ్నా ఆరోపించింది. ప్రజాస్వామ్యం పేరుతో ఇతర దేశాల్లో జోక్యం చేసుకుని, అక్కడి చమురు, ఖనిజ సంపదను దోచుకోవడమే వాటి అసలు ఉద్దేశమని విమర్శించింది. లిబియాలో గడ్డాఫీ, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ మరణాలు కూడా ఇలాంటి జోక్యం వల్లే జరిగాయని పేర్కొంది.ఈ సంక్షోభ సమయంలో భారత ప్రభుత్వ వైఖరిని శివసేన తీవ్రంగా తప్పుబట్టింది. ఒకప్పుడు కశ్మీర్ విషయంలో భారత్‌కు మద్దతిచ్చి, తక్కువ ధరకు చమురు అందించిన ఇరాన్ వంటి మిత్రదేశం విషయంలో మోదీ ప్రభుత్వం మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుల ప్రభావానికి లొంగిపోవడం వల్లే భారత్ ఈ మౌనాన్ని పాటిస్తోందని ఆరోపించింది. ఇజ్రాయెల్ నుంచి పొందిన పెగాసస్ స్పైవేర్, ఎన్నికల 'సైన్స్' వంటి సాంకేతిక 'మంత్రాల' కారణంగానే అధికార పార్టీ నోరు మెదపడం లేదని సంచలన ఆరోపణలు చేసింది."ఒక 'నిజమైన మిత్రుడి' మరణం పట్ల ప్రధాని మోదీ కనీసం గంటసేపైనా సంతాపం ప్రకటిస్తారా? లేక ట్రంప్, నెతన్యాహులకు భయపడి మౌనంగానే ఉంటారా?" అని సామ్నా సంపాదకీయం సూటిగా ప్రశ్నించింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

భద్రతపై కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, భారత పౌరుల క్షేమం కోసం ఆయా దేశాల ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## కార్నీ పర్యటన వేళ.. భారత్-కెనడా మధ్య యురేనియం డీల్

నిర్ణయించుకున్నట్లు కార్నీ వెల్లడించారు.

**స్వామి వివేకానంద సూక్తిని గుర్తుచేసుకున్న కెనడా ప్రధాని**

1893లో స్వామి వివేకానంద కెనడాలో పర్యటించిన విషయాన్ని మార్క్ కార్నీ గుర్తుచేసుకున్నారు."లేవండి.. మేల్కొనండి.. లక్ష్యం చేరేవరకు ఆగకండి" అన్న వివేకానంద సూక్తిని ప్రస్తావించారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు కార్నీ భారత్‌లో పర్యటిస్తున్నారు.

## మోదీ విదేశాంగ విధానం డొల్లతనం బయటపడింది: కాంగ్రెస్ ఫైర్

స్వయం ప్రకటిత 'విశ్వగురు' నాయకత్వంలో ఎంత ఆర్భాటం చేసినా వాస్తవం దాగదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. 2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడులకు కారణమైన వ్యక్తులను, పాకిస్థాన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రశంసిస్తున్నారని, ఆఫ్ఘనిస్థాన్‌కు వ్యతిరేకంగా పాక్‌కు అమెరికా మద్దతు ఇస్తోందని ఆయన గుర్తుచేశారు. అలాగే 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్‌పై టారిఫ్‌లు విధిస్తామని బెదిరించి, 2025 మే 10న ఆపరేషన్‌ను ఆపేశామని ట్రంప్ వందలసార్లు చెప్పుకున్నా ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఏకపక్షంగా ఉందని ఆరోపించారు. ఇక ఇరాన్‌పై యుద్ధం విషయంలో మోదీ ప్రభుత్వం స్పందించిన తీరు భారతీయ విలువలు, ప్రయోజనాలకు విరుద్ధమని జైరాం రమేశ్ మండిపడ్డారు. 2020 జూన్ 19న చైనాకు మోదీ క్లీన్ చిట్ ఇవ్వడం వల్లే లఢఖ్ సరిహద్దు చర్చల్లో భారత్ బలహీనపడిందని, ఇది అమరులైన జవాన్ల త్యాగాలను అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా మోదీ విదేశాంగ విధానం దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తోందని కాంగ్రెస్ ధ్వజమెత్తింది.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి: జగన్

తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

ఆ పరిస్థితులు 90 శాతం మారాయి. రైతులు దళారుల బారిన పడటం, డబ్బు కోసం తిరిగే పరిస్థితులు ఇప్పుడు లేవు. కూటమి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ధాన్యం అమ్మిన 24గంటల్లోనే, నేరుగా వారి అకౌంట్లలో డబ్బు జమ అవుతోంది. దళారులు అత్యధిక ధరలు ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు" అని ఆనం చెప్పారు.

## ఇరాన్‌పై యుద్ధం... ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని, చట్టవిరుద్ధ యుద్ధమని వారు ఆరోపిస్తున్నారు."ఇది అమెరికా కాంగ్రెస్‌పై జరిగిన దాడి. ఎలాంటి తక్షణ ముప్పు లేనప్పుడు అధ్యక్షుడు చట్టవిరుద్ధంగా యుద్ధం ప్రకటించారు. గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ కాంగ్రెస్‌తో సంప్రదించే నిర్ణయం తీసుకున్నారు" అని కాలిఫోర్నియా డెమోక్రాట్ ప్రతినిధి రో ఖన్నా తీవ్రంగా విమర్శించారు. కెంటకీ రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాసీ, సెనేటర్ రాండ్ పాల్ వంటి వారు కూడా ఈ యుద్ధానికి వ్యతిరేకంగా గళం విప్పారు. యుద్ధం ప్రకటించే అధికారం కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, ఇది 'అమెరికా ఫస్ట్' విధానం కాదని వారు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యకు వ్యతిరేకంగా ఓటింగ్ జరపాలని, ఇందుకోసం కాంగ్రెస్‌ను తక్షణమే సమావేశపరచాలని పలువురు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వారం మధ్యలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. అయితే, స్పీకర్ మైక్ జాన్సన్, సెనేట్ మెజారిటీ లీడర్ జాన్ థూన్ వంటి రిపబ్లికన్ అగ్ర నాయకులు ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించారు. అధ్యక్షుడికి రాజ్యాంగబద్ధంగా ఈ అధికారం ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ తన ప్రతీకార దాడులను ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విస్తరిస్తుండటంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

# సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అభివృద్ధికి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 02)

సూర్యలంక బీచ్ ను గోవా తరహాలో అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్యాటక రంగం వృద్ధికి నూతన విధానాలతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. ఇటీవల గోవా పర్యటన గొప్ప అనుభవాలు, అనుభూతిని మిగిల్చాయన్నారు. ఇప్పటికే 35 పేజీలతో ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామన్నారు. రెండు రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిస్తామన్నారు. గోవా చిన్న రాష్ట్రం అయినప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుందన్నారు. ఆ రాష్ట్రంలో ఉన్నంత జనాభా మన జిల్లాలో ఉందన్నారు. మంచి ప్రణాళికతో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించడం ద్వారా బ్లూ ఫ్లాగ్ బీచ్ గా ప్రాచుర్యం పొందిందన్నారు. పోలీసుల భద్రత, రవాణాశాఖ ద్వారా ప్రజల రవాణాకు వాహనాల సౌకర్యం, ప్రతినెల పెద్ద ఎత్తున సంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటివి అక్కడ జరుగుతాయన్నారు. అదే తరహాలో బాపట్లలోని బీచ్ లు అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమవుతుందన్నారు. అధికారులతో గోవా పర్యటించి, అధ్యయనం చేయడం నూతన అనుభవాలను నేర్పాయన్నారు. ఇలాంటి పర్యటనలు, అధ్యయనాలు అధికారులకు ఉండాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళిక, పట్టుదలతో ముందుకు వెళ్తే ఏదైనా సాధించగలరన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు డిఆర్‌డిఏ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. డ్వాక్రా మహిళలంతా కలిసి రూ.10.54 లక్షలు విరాళాలు ఇవ్వడం చాలా సంతోషదాయకం అన్నారు. చెక్కు రూపంలో ఆ నగదును సైనిక సంక్షేమ శాఖకు కలెక్టర్ అందజేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సిద్ధపడుతున్న వేటపాలెం మండలానికి చెందిన ఎస్సీ అభ్యర్థి ప్రొద్దుటూరు దినకర్‌కు పిఎంఎజేఎవై పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిజిటల్ ట్యాబ్‌ను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అంతర్జాతీయ వినికిడి దినోత్సవంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. వైద్య పరీక్షలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, డిఆర్ ఓ జి గంగాధర్‌గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డిఆర్‌డిఏ బి సింగయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారిని గుణశీల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహణ అధికారి జివిన్ నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్వేష రాజకీయాలకు చరమగీతం పాడుదాం

**రాహుల్ గాంధీ**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల 10 రోజుల రాజకీయ శిక్షణ శిబిరంలో పాల్గొన్న షేక్ సైదా**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 02)

విద్వేష రాజకీయాలకు చరమగీతం పాడాలని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం వికారాబాద్‌లోని హరిత రిసార్ట్స్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ శిబిరం ముగింపు సభలో ఉద్వేగంగా మాట్లాడారు. కులమత రాజకీయాలకు స్వస్తి చెప్పాలని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు మనందరం సమిష్టిగా కృషి చేయాలని మోడీని గద్దె దించే వరకు విశ్రమించరాదని, తమ తమ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని అవసరమైతే పిసిసి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి తాను సైతం మీ ప్రాంతానికి వచ్చి మీతో కలిసి పోరాడుతామని ఆయన అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఈ సందర్భంగా రాహుల్ గాంధీని కలిసి తమ జిల్లాలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను, సంస్థ గత నిర్మాణాన్ని గురించి వివరించారు. రాహుల్ గాంధీతో పాటు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ని కేకేసి రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంతంగి పాలంకరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
03.03.26 మంగళవారం


# పార్టీలు కాదు ప్రజలే నాకు ముఖ్యం

- జనార్ధన్ అరాచకాలు రోజుకొకటి బయట పెడతా
- ఇకనుండి వారంలో రెండు రోజులు ఒంగోలులోనే ఉంటా
- మాది అన్నం పెట్టిన కుటుంబం గంజాయి కాదు
- లెటర్ విషయం లో నా ప్రమేయం లేదు
- నా ఒక్కగానొక్క కొడుకు మీద ఒట్టు వేస్తా, నీ కూతురుపై ఒట్టు వేస్తావా
- నీవు ఓడిపోయినప్పుడు రెండు సంవత్సరాలు కనిపించకుండా పోలేదా
- ఒకరి సిఫార్సు అక్కర్లేదు, జిల్లా ఎస్పీతో నేరుగా మాట్లాడగలను
- దొంగ ప్రచారాలతో గెలిచింది నీవు
- తెలుగుదేశం, వైసిపి పార్టీలు కలిసి తనతో పోరాటం చేస్తున్నాయి
- ఎమ్మెల్యే దామచర్ల పై మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని ఫైర్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 02)**

పార్టీలు కాదు, ప్రజలే నాకు ముఖ్యమని, ప్రజల కోసం ఎంత దూరమైనా పోతానని మాజీ రాష్ట్ర మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు చేసిన వ్యాఖ్యలపై బాలినేని మీడియా ఎదుట ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా (తరువాయి 4లో...)

# దమ్ముంటే ఫేస్ టు ఫేస్ తేల్చుకుందాం

- బాలినేని వి పిల్ల చేష్టాలు
- కార్మిక నగర్‌కు రాజకీయాలకు సంబంధం లేదు
- అబద్ధాలు ఆడే వారే పిల్లలపై ఒట్టు వేస్తారు
- 13 వేల ఫేక్ పట్టాలు ఇచ్చిన ఘనత నీది
- 60 ఎకరాలకు రిజిస్ట్రేషన్‌లు జరగకుండానే పట్టాలిచ్చావు
- నీవు చేసిన మోసాలే నిన్ను ఓడించాయి
- చేసిన తప్పులు ఒప్పుకో, ఎదుటి వారి పై రుద్దొద్దు
- మాజీ మంత్రి బాలినేని పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ధ్వజం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 02)**

దమ్ముంటే ఫేస్ టు ఫేస్ తేల్చుకుందాం, ఉదయం 11 గంటలకు ఒంగోలు వచ్చి మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదుకు పారిపోవటం కాదు అంటూ మాజీ మంత్రి, జనసేన పార్టీ నాయకులు బాలినేని శ్రీనివాసులురెడ్డి పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులోని అగ్రహారం రైల్వే గేట్ అండర్ గ్రౌండ్ పాస్ బ్రిడ్జి పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలినేని చేసిన వ్యాఖ్యల పై దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన బాలినేని పిల్లల పై ఒట్టు వేస్తారా అని ప్రశ్నించారు. బాలినేనివి పిల్ల చేష్టలని ఎద్దేవా చేశారు. బాలినేని కూడా ఎన్డీఏ కూటమిలో ఉన్నారని, ఒంగోలులోనే ఉండి కూటమి పాలనలో ఏవన్నా (తరువాయి 4లో...)





# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 02)**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి పేర్కొన్నారు. సోమవారం జరుగుమల్లి మం డలం పైడిపాడు గ్రామంలో నిర్వహించిన మీభూమి - మీహక్కు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం ఈ పాసుపుస్తకాలు ముద్రించడం జరిగిందన్నారు. ఌ= కోడ్ సిస్టం పెట్టి,దాన్ని స్కాన్ చేస్తే పట్టాదారు పాసు పుస్తకం లబ్ధిదారుని వివరాలు, అదేవిధంగా భూమి యొక్క వారసులకు భూమి ఎక్కడ ఉందో తెలియకపోతే లొకేషన్ ఆధారంగా నేరుగా పొలం లోకి వెళ్ళేలా గొప్ప సిస్టంను తీసుకురావడం జరిగిందన్నారు. ఏర్పాటు చేశామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, సంక్షేమాన్ని, అబివృద్ధిని రెండు కళ్లు లాగ బావించి పని చేస్తోందని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రజల పట్టాదారు పాసు పుస్తకాల మీద (తరువాయి 4లో...)

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 02)**



జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుండి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జరిగిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసుతో కలిసి అధికారులతో సమావేశమై ఈ నెల 16వ తేదీ నుండి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఏపి ఓపెన్ స్కూల్స్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఎంపిక చేసిన 165 పరీక్షా కేంద్రాలలో 28,632 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. అలాగే ఈ నెల 16వ తేదీ నుండి ఈ నెల 28వ తేదీ వరకు ఎపి ఓపెన్ స్కూల్స్ 10వ తరగతి పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎపి ఓపెన్ స్కూల్స్ 10వ తరగతి పరీక్షలకు ఎంపిక చేసిన 14 పరీక్షా కేంద్రాలలో 1,144 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. అలాగే మార్చి 2 నుంచి మార్చి 13వ తేదీ వరకు ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలు జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,909 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఎపి ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్, (తరువాయి 4లో...)

# నగర పంచాయతీ కార్మికుల జీతాల సమస్యపై జేసీ సీరియస్

## బిల్లులు ఎందుకు పెట్టలేదంటూ ఇన్చార్జి కమిషనర్ పై ఆగ్రహం

## వెంటనే మూడు నెలల బిల్లులు పెట్టాలని ఆదేశం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 02)**



పొదిలి నగర పంచాయతీలో పరిశుద్ధ కార్మికుల జీతాల చెల్లింపు పై మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల జీతాల చెల్లింపు విషయంలో జరుగుతున్న ఆలస్యాన్ని సోమవారం ప్రజా ఫిర్యాదుల సందర్భంగా సిఐటియు మం డల నాయకులు, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ నగర పంచాయతీ పంచాయతీ నాయకులు బండి కోటేశ్వరరావు, నాగేశ్వరరావులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు నగర పంచాయతీ ఇంచార్జి (ఎఫ్ఏసి) మేనేజర్ షేక్షావలికి ఫోన్ చేశారు. పరిశుద్ధ కార్మికులు జీతాలు చెల్లింపులు ఎందుకు ఆలస్యం జరుగుతుందని ప్రశ్నించారు. నిధులు లేవని చెప్పడం సరికాదని ఆప్కాస్ లో చేరిన పంచాయతీ కార్మికులకు జీతాల విషయం ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. నగర పంచాయతీలో (తరువాయి 4లో...)

## 15వ డివిజన్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు సోమవారం 15 డివిజన్ రామ్ నగర్‌లో డివిజన్‌లోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ చేతుల మీదుగా అందజేశారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో పాటు వైద్యం చేయించుకునేందుకు ఇబ్బంది పడుతున్న ప్రజలకు టిడిపి ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ శరత్ చంద్ర, మిరియాల లక్ష్మి లకు చెక్కులు అందజేశారు.

## ఘనంగా శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత

### శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ



(షణ్ముఖ వెలుగు, చినగంజాం, మార్చి 02)

మండలంలోని పూలవారిపాలెం నందు శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ సమేత కోదండ రామచంద్రస్వామి శిలా విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ గ్రామం భక్తి శ్రద్ధలతో పులకించింది. ఆలయ వేద పండితులు అలహరి మోహన లక్ష్మీనరసింహచార్యులు, వెంకట శేషాచార్యులు, యాగ్నిక బ్రహ్మ శ్రీమాన్ వేదాంతం రంగాచార్యులు వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల నడుమ విశేషపూజా కార్యాక్రమాలు కన్నులపండుగగా నిర్వహించారు. ఆదివారం నుండి నిర్వహిస్తున్న పూజ కార్యక్రమలు సోమవారం పూర్తివటంతో గ్రామం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబానికి రావలసిన నగదును త్వరితగతిన విడుదల చేయాలి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మార్చి 02)

చీమకుర్తి మున్సిపాలిటీలో పనిచేసిన పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, కోవిడ్ కార్మికుల 3 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, చనిపోయిన కార్మికుల మట్టి ఖర్చులు, పిఎఫ్ సమస్యలు, ప్రమాద బీమా సమస్యలు పరిష్కారం చేయాలని, కార్మికులు పనిముట్లు కొత్తవి ఇవ్వాలని తదితర సమస్యల మీద కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు పి ఆంజనేయులు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, జడ పిచ్చయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు కాదు ప్రజలే నాకు ముఖ్యం

బాలినేని మాట్లాడుతూ దామచర్ల మీద లెటర్ రాశానని చేస్తున్న ప్రచారం అబద్ధమన్నారు. అది అబద్ధమని తన ఒక్కగానొక్క కుమారుడు పై ఒట్టు వేస్తానని, దామచర్ల కుమార్తె పై ఒట్టు వేయమని సవాల్ విసిరారు. తాను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలకు విలువనిస్తానని, అనంతరం పార్టీలకు అతీతంగా అందరితో కలిసి పని చేస్తానన్నారు. తాను కేవలం ఎన్నికల సమయంలోనే టిడిపి, జనసేనలపై కేసులు పెట్టినే తప్ప,ఆ తర్వాత కాదన్నారు. ఒంగోలులో ఆక్రమణల పర్వం జనార్ధన్ దే అన్నారు. కార్మిక నగర్లో 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలపై కొంత మంది గుండాలు అర్ధరాత్రి వేళ వచ్చి, గుడిసెలు పీకి వేస్తే పట్టించుకున్న నాథుడు లేడన్నారు. ఒంగోలులో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తెలుగుదేశం పార్టీ, వైసిపి పార్టీలు కలిసి బాలినేనితో పోరాటం చేస్తున్నాయన్నారు. డ్వాక్రా ద్వారా పేద మహిళల డబ్బు దోచుకున్నారన్నారు. ఎంక్వయిరీ పేరుతో అధికారుల పై చర్యలు తీసుకున్నారే తప్ప సూత్రధారులను వదిలి వేశారన్నారు.

ఇప్పటివరకు కూటమి ప్రభుత్వంలో ఉన్నానని నిశ్శబ్దంగా ఉన్నానని, తన పై వ్యక్తిగతంగా వస్తే చూస్తూ ఊరుకోనున్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేసిన తనకు ప్రజలు ఫోన్లు చేస్తారని, తమ సమస్యలు విన్నవిస్తారని పేర్కొన్నారు. కేవలం పవన్ కళ్యాణ్ కోసమే జనసేన పార్టీలో చేరాను అన్నారు. ఇక నుండి ఒంగోలులో దామచర్ల చేస్తున్న అరాచకాలు రోజుకు ఒకటి బయట పెడతానన్నారు. ఇక నుండి వారంలో రెండు రోజులు ఒంగోలు లోనే ఉంటానన్నారు. తమ కుటుంబం ప్రజలకు అన్నం పెట్టిన కుటుంబం అని, గంజాయి పెట్టిన కుటుంబం కాదన్నారు. సిఫార్సుల కోసం కిషన్‌రెడ్డి ద్వారా ఎస్పీతో మాట్లాడించాల్సిన గతి తనకి లేదని, అవసరమైతే నేరుగా నేనే ఎస్పీతో మాట్లాడగలను అన్నాడు. బొమ్మినేని మురళి కుటుంబ సభ్యులు తాను ఒంగోలు వచ్చినప్పుడు పోలీసులు మ్యాన్ హ్యాండిలింగ్ చేస్తారని భయపడుతుంటే, నేనే ఎస్పీకి ఫోన్ చేసి మురళి వచ్చి లొంగిపోతారని, మ్యాన్ హ్యాండిలింగ్ చేయవద్దని ఫోన్లో చెప్పానని పేర్కొన్నారు. ఇక నుండి దామచర్లను వదిలే ప్రసక్తే లేదన్నారు.

## దమ్ముంటే ఫేస్ టు ఫేస్ తేల్చుకుందాం

అవకతవకలు జరిగితే ప్రశ్నించాలని హితువు పలికారు. మెప్మా విషయంలో ఈ పాటికే విచారణ జరుగుతుందని, ఉద్యోగుల పై చర్యలు తీసుకున్నారని, మరికొందరి పై కూడా కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. అది వైసిపి నాయకులైన, మా వెంట తిరిగే టిడిపి కార్యకర్తలయినా ఎవరిని ఉపేక్షించమన్నారు. ఫోన్లో మాట్లాడుతా, ఉత్తరం పంపిస్తా, కాదు, చిత్తశుద్ధి ఉంటే నేరుగా అధికారులతో భేటీ అయి సమీక్షించాలని పేర్కొన్నారు. కార్మిక నగర్‌కు, రాజకీయాలకు సంబంధం లేదన్నారు. మీ కొడుకు సిసింద్రీ లాగా, మీ వియ్యంకుడు లాగా భూ రాజకీయాలు చేయమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు జగన్ వద్ద నుండి రూ.200 కోట్లు నిధులు తెచ్చి 400 ఎకరాలను పేదలకు పట్టాలు ఇచ్చామన్నారు. వాటిలో 13 వేల పట్టాలు ఫేక్ అని అధికారులు గుర్తించారన్నారు. 60 ఎకరాల భూమిలో రిజిస్ట్రేషన్ జరగకుండానే పట్టాలు ఎలా పంపిణీ చేస్తావన్నారు. నీవు చేసిన మోసాలు, నువ్వు మాట్లాడిన అబద్ధాలే నీ ఓటమికి కారణాలు అన్నారు. తప్పు చేస్తే ఒప్పుకోవాలి తప్ప, ఎదుటివారి పై రుద్ద వద్దన్నారు. ఇప్పటికైనా ఒంగోలులో ఉండి రాజకీయాలు చేయమని హితవు పలికారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై మొదటి సంతకంచేసిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. గతంలో లాగ పాసుపుస్తకాల కోసం మండల ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పనిలేదని , గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో గాని మన మిత్ర యాప్ లో గాని పెట్టుకోవచ్చని చెప్పారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాగంగా, రెవెన్యూ క్లినిక్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. రైతులకి సకాలంలో ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నామన్నారు. వ్యవసాయానికి తోడ్పాటుగా మండలానికి రెండు డ్రోన్లు ఇస్తున్నామన్నారు. అవసరం అయితే వెలుగు, వ్యవసాయశాఖ ద్వారా అదనంగా డ్రోన్లు ఇస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్వేయమన్నారు. త్వరలో దివ్యాంగులకి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు. డిసెంబర్ 3 వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు దివ్యాంగులకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడానికి కేబినెట్ లో ఆమోదం చేశారన్నారు. ఈనాం భూముల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లో బాగంగా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది ఉంటే అంత మందికి తల్లుల ఖాతాలలో 13 వేల రూపాయలు జమ,దీపం-2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, వంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం లేకుండా అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ అబివృద్ధి, సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కొండెపి నియోజకవర్గంకి 603పాసు పుస్తకాలు వచ్చాయన్నారు. ఏపి మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన భూముల హక్కు పత్రాల మీద తన ఫోటోలు వేసుకుని కోట్ల రూపాయలు డబ్బులు వృథా చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి, అక్రమాలకు తావులేకుండా పరిపాలన సాగిస్తుందన్నారు. కొండపి నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను, మంత్రి ఎంతో కష్టపడుతున్నామని చెప్పారు. మంత్రి ప్రత్యేక చొరవతో సంగమేశ్వరం ప్రాజెక్టుకి రూ.165 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చిన మంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు . ఈ ప్రాజెక్టు రావటం ద్వారా 10 వేల ఎకరాలకు నీరు అందుతుందని ఇదొక చరిత్ర అన్నారు. రూ.60 కోట్లతో పంచాయతీరాజ్, అర్ అండ్ బి రోడ్లు వేశామన్నారు. కొండపి నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్ గా చేస్తాననని ముఖ్యమంత్రి మాట ఇచ్చారన్నారు. పాకాల గ్రామంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించడం ద్వారా రాష్ట్ర స్థాయిలో పాకాల బీచ్ తెలిసిందని, ఈ బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, జరుగుమల్లి తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ రమణమూర్తి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్మికుల జీతాల సమస్యపై జేసీ సీరియస్

ఉన్న నిధులను ఏ విధంగా ఖర్చు చేశారో, ఏ పనులకు ఎంత కేటాయించారో తెలపాలని ప్రశ్నించారు. ముందుగా పారిశుధ్య కార్మికుల జీతాలు ఇచ్చిన తర్వాతనే ఏవైనా నిధులు ఉంటే అభివృద్ధి పనుల కేటాయించాలని, తక్షణం కార్మికుల జీతభత్యాల సంబంధించిన బిల్లులను పెట్టాలని ఆదేశించారు. సిబ్బంది కొరతపై ఆరా తీయగా నగర పంచాయతీలో తగినంతమంది పారిశుధ్య కార్మికులు లేరని చెప్పడంపై పారిశుధ్య కార్మికులు **నగర పంచాయతీ కార్మికుల జీతాల సమస్యపై జేసీ సీరియస్** ఎంతమంది ఉన్నారో వారంతా ఆయా విధుల్లో ఉండేలా చూడాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు నర్రా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు త్వరలో పొదిలి నగర పంచాయతీని సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పొదిలి మున్సిపాలిటీలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని ప్రస్తుత ఉన్న కార్మికులతోనే ఎక్కువ పనులు చేయాల్సి రావడంతో వారు తీవ్ర పని ఒత్తిడికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని జాయింట్ కలెక్టర్‌కు వివరించామన్నారు. విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుల కుటుంబాలకు జీవో నెంబర్ 25 ప్రకారం ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్, ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరామన్నారు. అదేవిధంగా రిటైర్ అయిన లేదా విధుల్లో మరణించిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నగర పంచాయతీ విధుల్లోకి తీసుకొని వారసులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒకటి రెండు రోజుల్లో నగర పంచాయతీని సందర్శిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



ముఖ్యమంత్రి ఫోటోతో పాటు హద్దు రాళ్లపై కూడా తన ఫోటో ముద్రించుకొని ప్రజల సొమ్ము సుమారు 700 కోట్లు దుర్వినియోగం చేశారని మంత్రి అన్నారు. ఎన్నికల హామీలో బాగంగా10వ తరగతి, ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సంబంధిత పరీక్షల ప్రశ్న పత్రాలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడంతో పాటు బందోబస్తు కొరకు అవసరమైన పోలీసులను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లను మూత వేయించాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన మేర చీఫ్ సూపరింటెండెంట్స్, రూట్ ఆఫీసర్లను, ఇన్విజిలేటర్లను నియమించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షలు జరుగు రోజున ఫ్లైయింగ్ స్క్వాడ్ చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లా విద్యా శాఖాధికారి రేణుక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సిపిడిసిఎల్ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, ఆర్‌టిసి, విద్యుత్, తపాలా, ఖజానా శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కూటమి ప్రభుత్వం పంగనామాలు


## దళిత నేత నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)
ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కూటమి ప్రభుత్వం పంగనామాలు పెట్టిందని దళిత నేత నీలం నాగేంద్రరావు అన్నారు. సోమవారం కొండేపి మండలం రేఖలగడ్డ గ్రామానికి ఒక కార్యక్రమానికి వచ్చిన నీలం నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి 3.32 లక్షల కోట్ల అంచనాతో బడాయి బడ్జెట్ ప్రవేశపెట్టినదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపులు పెంచుకుంటూ పోతున్నారే తప్ప ఆ బడ్జెట్లో భాగస్వాములైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రం కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించుగా పంగనామాలు పెడుతుందన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన దళితుల 27 సంక్షేమ పథకాలని అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గత రెండేళ్లలో ఎస్సీ ఎస్టి బిసి కార్పొరేషన్ కు 2023-24 ఆర్థిక సంవత్సరం ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాల నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. మరలా 24-25 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు రూ.341 కోట్ల రూపాయలు కేటాయించి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. బిసి కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేసి గత సంవత్సరం మహాత్మ పూలే జయంతి రోజు రుణమేల నిర్వహించి మంత్రులు ఎమ్మెల్యేలతో బాధితులకు యూనిట్లు ఇస్తున్నట్లు ఫోటోలు దిగారే కానీ రాష్ట్రంలో ఒక్క యూనిట్ కూడా గ్రౌండింగ్ చేయలేదన్నారు. 25-26 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ కు రుణాల లబ్ధిదారుల వయసును 50 ఏళ్లుగా నిర్ణయించి బిసి మరియు కాపు ఈడబ్ల్యూఎస్ కులాల లబ్ధిదారులకు మాత్రం 60 సంవత్సరాలుగా నిర్ణయించి ఆ రుణాలు కూడా ఆన్లైన్ ఆపేసారన్నారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ 11,118 లక్షల 840 బడ్జెట్ కేటాయిస్తున్నట్టు ప్రకటించి దళితుల్ని మూడవసారి దగా చేయడమేనన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెండేళ్ల నుండి కులాంతర వివాహ నిధులు కూడా విడుదల చేయకుండా సంక్షేమానికి తోట్లు పొడిచాడు అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఓట్లు వేయించుకున్న కోటలు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయకుండా కొన్ని బీసీ కులాలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తూ భూములు లేని ఎస్సీ ఎస్టీలకు మాత్రం భూములు ఇవ్వకుండా చాప చుట్టిందన్నారు. అలాగే చంద్రన్న బీమా పేరుతో సహజ మరణానికి 5 లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షల ప్రకటించిన కూటం ప్రభుత్వం గత రెండేళ్లలో రూ.300 కోట్లు కేటాయించేరే గాని ఒక్కరికి చంద్రన్న బీమా అమలు చేయలేదన్నారు. పార్టీ తహితంగా పేద ప్రజలందరికీ ప్రమాద బీమా అమలు చేయవలసిన ప్రభుత్వం ప్రమాద బీమా పోర్టల్ ను అడ్రస్ లేకుండా చేసిందన్నారు. 19-59 ఏళ్ల ఉన్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామని గత రెండేళ్లులో ఎగనామం పెట్టాడన్నారు. పట్టణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల హామీ ఎటు పోయిందో తెలియదన్నారు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి అభివృద్ధికి కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయింపులు ఖర్చులు పంచ పాండవులు-మంచం కోళ్ళ కథలా మారిపోయింది అన్నారు. అమరావతి నిర్మాణానికి పోలవరం ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం వద్ద పోటీలు పడి లక్షల కోట్లు తెస్తున్న చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్డిసిఎన్ఎస్కేఎఫ్ డిసి, ఎన్బిసి, ఎఫ్డిసి లాంటి పథకాలకు నిధులు లేకుండా మనువాదంతో ఆర్థిక అణిచివేత కొనసాగిస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ మరియు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నయవంచిన చేస్తుందన్నారు. విదేశీ కంపెనీలకు 99 రూపాయలకే ఎకరం భూమి లీజుకిస్తున్న కూటమి ప్రభుత్వం 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులకు స్మశాన భూములు కూడా కేటాయించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ను కూడా హత్య అత్యాచార బాధితులకు కూడా కూటమి ప్రభుత్వం తమ వంతు వాటా విడుదల చేయడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి రాష్ట్ర బడ్జెట్లో దళితుల వాటా కేటాయింపు ఖర్చులపై దళిత సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సంవత్సరం అయినా ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లకు సబ్సిడీ రుణాలు అయినా విడుదల చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు సృజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, పట్రా బంగారం, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జి రామ్ జి 125 రోజులు ఉపాధి

### హామీ పని దినాలకు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి ఎంపిడిఓ సురేష్, ఏపిఓ అబ్దుల్లా





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 02)
మండల కేంద్రమైన ఉలవపాడు ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం ఫేస్ స్కాన్ అప్లికేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఓ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అక్రమాలకు ప్రభుత్వం ఆనకట్ట వేసింది. గ్రామీణ ఉపాధి హామీ పని ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు జరుగుతుంది. పని మొదలుపెట్టే సమయంలో ఫేస్ స్కాన్ ఒకసారి తీయబడుతుంది. మరల తిరిగి పని ముగించే సమయానికి మరోసారి ఫేస్ స్కాన్ తీయబడుతుంది. అంతేకాకుండా గ్రామీణ ఉపాధి హామీ పనికి వచ్చు వారందరు తప్పకుండా ఈ కేవైసీ చేయించుకోవాలి. లేకుంటే పని చేసే కూలీలకు హాజరు తీసుకోదు కనుక తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకునే విధంగా కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించాలని తెలియజేశారు. కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు దగ్గర ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏపీఓ అబ్దుల్లా, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

---

# పత్తి నాగేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 02)
బద్వేల్ పట్టణంలోని విష్ణు ప్రియ టెక్స్ టోరియం అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, సురేష్ బాబు, మధుసూదన్ తల్లి పద్మావతమ్మ మార్చి ఒకటో తేదీన గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్‌రెడ్డి పలువురు నాయకులుతో కలిసి సోమవారం సాయంత్రం వాసవి అపార్ట్మెంట్లోని వారి స్వగృహంకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంచితనానికి మారు పేరుగా నిలిచిన పద్మావతమ్మ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్ల పూటీ ప్రసాద్, కెవి సుబ్బారావు, పివీఎన్ ప్రసాద్,తులసి వెంకట శివ నారాయణ సి,వి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ సుధాకర్, తుమ్మలపెంట సురేష్ బాబు, వార్త జర్నలిస్టు వల్లంకొండు వెంకటరమణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజ, కొప్పర్తి రాదయ్య, దొంతంశెట్టి కిషోర్ కుమార్, కరెంటు నరసారెడ్డి, రామ్మూర్తి నాయుడు, సింగంపల్లి శివయ్య స్వామి, చింతకుంట కృష్ణమూర్తి, లకిడి విజయభాస్కర్, వెంకటసుబ్బయ్య, చిన్ని బసవయ్య, ముచ్చర్ల సుధాకరరావు, అబ్బిరెడ్డి రామసుబ్బయ్య, వల్లంకొండు సత్యనారాయణ, చెవుల కృష్ణమూర్తితో పాటు పలువురు టిడిపి నాయకులు, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం




### వార్డెన్‌ల పనితీరు, హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పై విద్యార్థుల తల్లిదండ్రుల్లో సంతృప్తి శాతం పెరగాలి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉమ్మడి ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులతో మంత్రి స్వామి సమీక్ష

(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 02)
పదవ తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్-ఘాబొ లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 పరీక్షల్లో అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులకు వార్డెన్ లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. మెనూ, వార్డెన్‌ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ప్రతిరోజు తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం అందించాలి, దీనిలో రాజీ పడితే ఉపేక్షించేదిలేదు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టల్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నామని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమీక్షలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి ఎం లక్ష్మ నాయక్, ఉమ్మడి జిల్లా ఎఎస్‌డబ్ల్యుఓలు పాల్గొన్నారు.



---

# స్వర్ణాంధ్ర 2047 క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 02)
వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "స్వర్ణాంధ్ర 2047" క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సోమవారం పిజిఆర్ఎస్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం పేదరిక నిర్మూలన, ఉపాధి ఉద్యోగ కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, వ్యవసాయంలో సాంకేతికత, ప్రపంచ స్థాయి రవాణా, స్వచ్ఛ ఆంధ్ర, అని దశల్లో సమగ్ర సాంకేతికత మొదలైన 10 సూత్రాలతో విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఈ పది సూత్రాల ప్రాధాన్యతను వివరిస్తూ "స్వర్ణాంధ్ర 2047" అంశంతో రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్లను జిల్లా, మండల స్థాయి కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు పంపిణీ చేయాలని సమాచారశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, డిఆర్ఓ జి గంగధర్‌గౌడ్, సమాచార శాఖ ఏడి పి వెంకటరమణ, డియంహెచ్ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 02)**

పాఠశాలలు, కళాశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. పాఠశాలలో కళాశాలల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలని కలెక్టర్ చెప్పారు. పదో తరగతి, మిగిలిన తరగతుల విద్యార్థుల పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలన్నారు. విద్యార్థుల ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. వేటపాలెం మండలంలో విద్యార్థుల హాజరు 87 శాతం ఉండడంపై ఆరా తీశారు. గైర్హాజరు ఉంటే డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఉన్నందున, పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల హాజరు నూరు శాతం ఉండాలని, చెరుకుపల్లి మండలంలో ఉపాధ్యాయుల హాజరు 84 శాతం ఉండడం ఏమిటని ప్రశ్నించారు. మధ్యాహ్నం భోజన పథకం అమలులో చుండూరు మండలం 93 శాతమే ఉండడం ఏమిటని నిలదీశారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీలో ఇంకొల్లు మండలం చాలా తక్కువగా ఉండడంపై ప్రశ్నించారు. మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను సచివాలయాల

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు విధిగా పరిశీలన చేయాలన్నారు. చిన్నగంజాం మండలంలో పరిశీలనలు 70 శాతమే ఉంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్లు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 50 మంది డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. వాటిని తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. మరి కొంతమంది ఉన్నట్లు ఫిర్యాదుల నేపథ్యంలో ఎంపీడీవోలు స్పష్టమైన నివేదిక పంపాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియ కొల్లూరులో 87.50 శాతం అండగా చీరాల, మార్టూరు, పిట్టలవానిపాలెం, పర్చూరు, ఇంకొల్లు మండలాలలోనూ ఇదే పరిస్థితి కొనసాగడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇకేవైసి పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. 500 మంది సర్వేలు ప్రారంభించకపోవడంపై నిలదీశారు. సచివాలయాల సిబ్బంది సక్రమంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్ సచివాలయాల జిల్లా ఇన్చార్జి విజయలక్ష్మి, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్, ఎంపీడీవోలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయఅంజనేయస్వామి తిరునాళ్ళామహోత్సవం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 02)**

ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా చిన్నగంజాం మార్కెట్ సెంటర్ నందు వేంచేసిన శ్రీ అభయఅంజనేయ స్వామి దేవలయ తిరునాళ్ళా మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. అలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరునాళ్ళ సందర్భంగా



ఆలయంను పులమాలలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. తెల్లవారుజామునుండే స్వామి వారికి సుప్రభాత సేవ, దీపారాదన, పుణ్యావాచనం, అర్చనలు, అభిషేకలు, ఆకుపూజ, తదితర ప్రత్యేక పూజలను వేదపండితులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా స్వామివారికి పూజలు చేశారు. తెల్లవారుజాము నుండే చుట్టు పక్కల గ్రామాల నూండి భక్తులు ఆధిక సంఖ్యలో తరలి రావడంతో దేవలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అలయ కమీటి కొత్తపాలెం పంచాయతీ అన్నీ ఏర్పాట్లు చేసింది. తిరునాళ్లుల్లో భాగంగా విద్యుత్ ప్రభ, పలు సంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేసారు.

## చిన్నారికి అక్షరాభ్యాసం చేసిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 02)**

వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఆశ్రిత జెస్లిన్ మూడేళ్ల చిన్నారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అక్షరాభ్యాసం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఈ అరుదైన కార్యక్రమం జరిగింది. డాక్టర్, ఐఏఎస్ అధికారి ఉపాధ్యాయిడిగా అక్షరాభ్యాసం నిర్వహించారు. వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పి మోహన్, మెర్సీల కుమార్తె మూడేళ్ల చిన్నారికి కలెక్టర్ అక్షరాభ్యాసం చేశారు. అ..ఆ...లు దిద్దించారు.

## సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 02)**

చంద్రన్న పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు. సోమవారం చిన్నగంజాం గ్రామం సోపిరాల నందు మండల ఎంపిడిఓ కె.ధనలక్ష్మి అధ్యక్షతన,సర్పంచ్ రాయని అత్మరావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా 40లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న నాలుగు సిమెంట్ రోడ్లుకు పోద వీరయ్య శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పొద వీరయ్య, గ్రామ సర్పంచ్ రాయని ఆత్మరావు, పిఅర్ ఏఈ దాసు, ఎపిఓ లక్ష్మీ కుమారి, వైస్ సర్పంచ్ రాఘవయ్య, అబ్దుల్ కలాం అజాద్, వడ్లముడి సత్యం, నరహరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 80 ఫిర్యాదులు

## ఫిర్యాదుల పై విచారణ చేపట్టి సత్వర పరిష్కారం చేయాలి

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)**

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. దాదాపు 80 మంది అర్జీదారులు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో జిల్లా ఎస్పీకి అందజేశారు. అందిన ఆయా ఫిర్యాదుల పై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదుల పై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూ, ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, తదితర ఫిర్యాదులు ఉన్నాయి. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, కందుకూరి ఇన్స్పెక్టర్ ఎస్కె అన్వర్ భాష, చీమకుర్తి ఇన్స్పెక్టర్ ప్రసాద్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, ప్యానల్ అడ్వకేట్ బి బాలాజీ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.







## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషన్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 02)**

వెలుగు డిపార్ట్మెంట్ వారు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల స్కిల్ డెవలప్మెంట్ బయటకు తీసి వారికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవనోపాధి పెంచడానికి ఎంతో కృషి చేస్తున్నారని మండల ఎంపిడిఓ కె ధనలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని చింతగుపల గ్రామం నందు గ్రామ సర్పంచ్ నారాయణ అధ్వర్యంలో ఎంపిడిఓ కె ధనలక్ష్మి అధ్యక్షతన ఎపిఏమ్ సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సౌజన్యంతో పొదుపు గ్రూప్ సభ్యురాలు బెజ్జం రమాదేవికి పీఎంఈజిపి కింద ఐదు లక్షల విలువ చేసే కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మిషన్ ను ఎంపిడిఓ ధనలక్ష్మి, సర్పంచ్ నారాయణ చేతుల మేదగ అందజేశారు. సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా గ్రామాల్లో నిరుద్యోగులకు జీవనోపాధి పెంచడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మాధవి, వివోఏలు పరిమళ, లలిత, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగును నింపింది లూయిస్ బ్రెయిలీ

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 02)**

బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదినము పురస్కరించుకొని సోమవారం కనిగిరి అంధుల సంక్షేమ కార్యాలయంలో వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్‌లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయడం, విద్యను స్వేచ్ఛతో పొందడంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిందువుల ఆధారంగా రూపొందించబడింది. ఇది అక్షరాలు, సంఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రదర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. డాక్టర్ పెరుగు మురళి కృష్ణ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం, అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి, సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది. లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమనికి అన్నదానం డాక్టర్ పెరుగు మురళికృష్ణ ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ గురుబ్రహ్మం జ్ఞాపకార్థంగా అడ్వకెట్ శ్రీనివాసులు (వాసు) దుప్పట్లు, డాక్టర్ సుబ్బారెడ్డి హాస్పిటల్ శిరి, బట్టలు షాప్ వేంకటాద్రి చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరయ్య, సింగయ్య, శ్రీను, అంధులు, తదితరులు పాల్గొన్నారు.






# చీరాల ఆర్డీవో అవినీతి, అక్రమాలపై విచారించండి

## సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగార్జున రెడ్డి ఫిర్యాదు

## విచారణకు ఆదేశించిన బాపట్ల జిల్లా కలెక్టర్

## నివేశన స్థలాలు, అసైన్డ్ భూములు, కరకట్ట ఆక్రమణలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 02)**

అవినీతికి పాల్పడి చీరాల నియోజకవర్గంలో భూకబ్జాలను, ఆక్రమణలను ప్రోత్సహిస్తూ, వాస్తవాలను మరుగునపరచి అవాస్తవాలతో కూడిన తప్పుడు నివేదికలు సమర్పించి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తప్పుదారి పట్టిస్తూ, రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు జరపకుండా కాలయాపన చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడిన చీరాల ఆర్డీవో టీ చంద్రశేఖర్ నాయుడు మీద చట్టపరమైన చర్యలు చేపట్టి, ప్రభుత్వ భూములను, నివేశనా స్థలాలను, కరకట్టలను కాపాడి అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ సీనియర్ జర్నలిస్టు ఎన్ నాగార్జునరెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ను కలిసిన నాగార్జున రెడ్డి ఆధారంతో సహా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో విచారణ జరిపి అనంతరం తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లుగా నాగార్జున రెడ్డి మీడియాకు తెలిపారు. వేటపాలెం మండలం కొత్తపేట, చల్లారెడ్డి పాలెం పంచాయతీల పరిధిలో ప్రభుత్వ నివేశన స్థలాలను, వ్యవసాయ భూములను, కరకట్టలను ఆక్రమించిన వ్యక్తులపై పి జి ఆర్ ఎస్ నందు నమోదైన ఫిర్యాదులపై విచారణ అనంతరం భూ కబ్జాలు, ఆక్రమణలు రుజువైనప్పటికీ, సంబంధిత పంచాయతీరాజ్, రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వాస్తవాలను



నివేదించకుండా, పరస్పర విరుద్ధమైన తప్పుడు నివేదికలు సమర్పించి ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని నాగార్జునరెడ్డి ఫిర్యాదులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో గత నవంబరు 19వ తేదీన కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన ఉత్తర్వులను ఈ రోజు వరకు అమలు చేయకుండా చీరాల ఆర్డీవో ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారని, భూ కబ్జాలు, ఆక్రమణలు వ్యవహారంలో నమోదైన పిజిఆర్ఎస్ ఫిర్యాదు బిపిటి 20250426170 విషయమై అడిషనల్ సెక్రెటరీ, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) కార్యాలయం వారు జనవరి 7వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులను ఈ రోజు వరకు అమలు చేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజాప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ చీరాల ఆర్డీవో అధికారదుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దత్తక్షేత్రం, చేనేతపురి కాలనీలలో ఖాళీ స్థలములు గుర్తించి అర్హులకు మంజూరు చేసి, శ్మశాన భూమి, పిల్లలకు ఆటస్థలం, కమ్యూనిటీ హాల్ తదితర ప్రజా అవసరములకు భూమి కేటాయించి ప్రభుత్వం మీద ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందే విధంగా తగు చర్యలు చేపట్టాలని నాగార్జునరెడ్డి కలెక్టర్‌ను కోరారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏఐకెఎంఎస్ ధర్నా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)**

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని కొనసాగించాలనీ, కొత్తగా తీసుకొచ్చిన విబి జీ రామ్ జి పథకొన్ని వెనుక్కుతీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించింది. ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కోడూరు నాంచార్లు అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావులు మాట్లాడుతూ మోడి తీసుకువచ్చిన విబిజీరామ్ జీ పథకానికి 2 లక్షల 30 వేల కోట్లు రూపాయలు కేటాంచాల్సి వుండగా, 95 వేల 692 వందల కోట్ల రూపాయలు కేటాయించి, సంవత్సరానికి 125 రోజులు ఉపాధి కల్పిస్తామని చెప్పడం పచ్చిమోసమన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇప్పటి వరకు కేంద్రమే 100 శాతం నిధులు కేటాయిస్తుంటే జీ రామ్ జి పథకం 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెబుతుందని, మన రాష్ట్రం ఇప్పటికే 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉంటే చంద్రబాబు ప్రభుత్వం రూ.3346 కోట్ల కేటాయించి, గ్రామీణ పేదలకు 125 రోజులు ఎలా ఉపాధిని కల్పిస్తారని పశ్నించారు. నీధులు లేని జీ రామ్ జి పథకాన్ని గ్రామీణ పేదలంతా ఐక్యమై తిప్పికొట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ పేదలూ, వారిలో 58 శాతం మహిళలు, 19 శాతం దళితులు, 18 శాతం గిరిజనులు లబ్ది పొందుతున్న పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, కార్పోరేట్ శక్తులకూ, ధనికవర్గాలకు మేలు చేసేందుకే విబిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చారని వారన్నారు. ధర్నా సందర్భంగా విబిజి రాంజీ పథకం రాష్ట్రాల పై భారం మోపుతుందంటూ అరుణోదయ సంస్థ ఏర్పాటు చేసిన దృశ్యమాలిక ఆలోజింపజేసింది. ఈ ధర్నాలో పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భారతి, మంజుల, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు హనుమంతరావు, వై చంద్రశేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రంగారావు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి.ఎస్ సాగర్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, జిల్లా నాయకులు నారాయణ, వైవి కృష్ణారావు, సిహెచ్ పద్మ, సీతారావమ్మా, కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# వైసీపీ నిర్లక్ష్యానికి చెక్ కూటమి ప్రభుత్వంతో రోడ్లకు మహర్దశ

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో రహదారుల పునరుద్ధరణ

## ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

## రూ.5.40 కోట్లతో మరమ్మత్తు పనులకు గ్రీన్ సిగ్నల్



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు ప్రతినిధి, మార్చి 02)**

పర్చూరు నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ ప్రారంభమైంది. అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశంతో రహదారులు నూతన సొబగులతో రూపుదిద్దుకోనున్నాయి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లు పూర్తిగా అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గుంతలతో నిండిన రహదారులు, అస్తవ్యస్తంగా దెబ్బతిన్న రోడ్లపై ప్రయాణ సౌలభ్యం లేక రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు రోజూ కష్టాలు పడాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి ఫలితంగా బాపట్ల జిల్లా పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో పలు కీలక ఆర్ & బి రోడ్ల అభివృద్ధికి రూ.5.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు జీఓ ఆర్టీ నం.115 విడుదల చేస్తూ రోడ్లు భవనాలు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించి, ప్రయాణానికి అనుకూలమైన రహదారులుగా మెరుగుపరచి అభివృద్ధి చేయడం మా లక్ష్యం అన్నారు. ప్రజలకు సురక్షిత, సౌకర్యవంతమైన రవాణా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధాన జీవనాధారం కావడంతో రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. అలాగే విద్యార్థులు, ఉద్యోగులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ పనులు ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**అభివృద్ధి దిశగా పర్చూరు...** పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరిగిందని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్డు పనులు మంజూరవుతాయని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో గుంతల రహదారులతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారనిడకూటమి ప్రభుత్వంలో నూతన రహదారులు కళకళ లాడుతున్నాయన్నారు. పర్చూరులో రోడ్లకు మహర్దశ ప్రారంభమైందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

# బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 02)**

బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యమని మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 32 మంది అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదు పై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదే విధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, ఇతర సమస్యల పై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజల విశ్వాసం పెంపొందించడమే కాకుండా బాధితులకు తక్షణ సహాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్, కంభం సీఐ కె మల్లికార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కనిగిరిలో స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 02)**

కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తాం. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శంకర్, స్నేహహస్తం సభ్యులు అక్బర్ వలి, బాల చెన్నారావు, మీరా మొహిద్దిన్, కిషోర్ బాబు, ఇమామ్ హుస్సేన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 02)**



బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐక్యత, స్నేహభావం నింపాలని ఆయన ఆకాంక్షించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశపు సంస్కృతి అని పేర్కొంటూ ఈ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరచాలని కోరుకున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు యుద్ధాలు, ఉద్రిక్తతలతో అశాంతిగా ఉన్న వేళ, భారతదేశం మాత్రం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో శాంతి, సామరస్య వాతావరణంలో హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటోందని ఆయన అన్నారు. ఇది దేశ నాయకత్వం, ప్రజల పరస్పర విశ్వాసం, సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యల ఫలితమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో హోలీ పండుగ కొత్త రంగులు, కొత్త ఆశలు తీసుకురావాలని, దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# రథోత్సవ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 02)**

అద్దంకి మండలం సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి 71వ వార్షికోత్సవం తిరునాళ్ల రథోత్సవ బందోబస్తు ఏర్పాట్లను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రథోత్సవానికి 650 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. తిరునాళ్లతో పాటు జరగనున్న రథోత్సవానికి ముగ్గురు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 40 మంది ఎస్ఐలతో కలిపి మొత్తం 650 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో 64 సీసీ కెమెరాలు, 6 బాడీ వోర్న్ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం పహారా కాసేందుకు 5 డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. తిరునాళ్లలో అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించి తనిఖీ చేయడానికి 11 ఫింగర్ ప్రింట్ పరికరాలను వినియోగిస్తున్నారని చెప్పారు. అదనంగా హైవే రహదారి పై ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా 5 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన ఎస్పీ బందోబస్తు నిర్వహణ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. రథోత్సవం సందర్భంగా తోక్కిసలాట జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. దేవాలయంలోని క్యూ లైన్‌ను పరిశీలించి, ఏర్పాట్లు ఎలా ఉన్నాయో భక్తులను అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్‌లో భక్తులు దర్శనానికి వచ్చే విధానం, వెళ్లే విధానంపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభల ఏర్పాటు జరుగుతున్న పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరునాళ్లకు, రథోత్సవానికి వచ్చి వెళ్లే భక్తులకు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తిరునాళ్లలో జేబుదొంగలు, సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక స్పెషల్ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. తిరునాళ్లకు, రథోత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులు తమ పర్సులు, సెల్‌ఫోన్లను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. మహిళలు బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరిపైనైనా అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందికి సమాచారం ఇచ్చి సహకరించాలని భక్తులకు సూచించారు. వాహనాల రద్దీని డ్రోన్ కెమెరాల ద్వారా అంచనా వేసి, అవసరమైతే హైవేపై ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి బంధుమిత్రులతో కలిసి ట్రాక్టర్లు, టాటా ఏసీలు మరియు ఇతర వాహనాలలో వచ్చే భక్తులు పోలీసుల నిబంధనలు, దేవాలయ అధికారుల సూచనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ఏ ఒక్క పోలీసు సిబ్బంది అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఏఆర్ డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, అద్దంకి సిఐలు సుబ్బరాజు, మల్లికార్జునరావు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.









## సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపొద్దు జేసీ శ్రీనివాసులు








**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 02)**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపద్దని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అధికారులకు తగిన సూచనలు చేశారు. సమస్యలపై వచ్చే ప్రజలను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని తెలిపారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి తగిన న్యాయం చేయాలన్నారు. ముఖ్యంగా మార్కాపురం జిల్లాలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది జిల్లా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గైర్హాజరవడంపై ఫోన్లో మండిపడ్డారు. మరోసారి నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని వారిని హెచ్చరించారు. ఇప్పటినుంచి జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో గ్రామాలు, పట్టణాల్లోని హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆర్టీసీ బస్టాండ్‌లు, అన్నా క్యాంటీన్లు మొదలగు వాటిని తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల తీరు తెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వారిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం వివిధ సమస్యల పై 83 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనుల శాఖ ఏజీ పోలిరెడ్డి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జెన్నెమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సురేష్ బాబు, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఐసీడీఎస్ జిల్లా ఇన్చార్జి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)**

శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మి నరసింహస్వామి వార్ల 71 వ వార్షిక తిరణాళ్ల సందర్భంగా సోమవారం సింగరకొండ లోని ఆంజనేయ స్వామిని, లక్ష్మీనరసింహస్వామిని ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు దామచర్ల జనార్ధన్‌కి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువాతో సత్కరించి ఆశీర్వాదం ఇచ్చారు. ఆయన వెంట ఒంగోలు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి గృహనిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి

### పల్లెపండుగ పనులు వేగవంతం చేసి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 02)**



జిల్లాలో గృహనిర్మాణ పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీసీ హాల్‌లో హౌసింగ్ మరియు పల్లెపండుగ కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ప్రతి లబ్ధిదారునికి సమయానికి గృహం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఫీల్డ్ స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి సరఫరా, సాంకేతిక మార్గదర్శకాలు సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు. అలాగే పల్లెపండుగ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్) నిధుల ద్వారా సమర్ధవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం, చెరువులు, కాలువల శుభ్రత, మట్టి మరియు నీటి సంరక్షణ, వృక్షారోపణ, గ్రామ రహదారుల మెరుగుదల, తాగునీటి వనరుల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.పల్లెపండుగ సందర్భంగా గ్రామాలను స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దే దిశగా సమగ్ర చర్యలు తీసుకోవాలని, గ్రామస్థుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకటేశ్వరావు, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, అన్ని మండాలల ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**విబిజి రామ్ చట్టం పోస్టర్ ఆవిష్కరణ :** "జన్ సంవాద్" ప్రచార కార్యక్రమాల్లో భాగంగా వి.బి.జి రామ్ చట్టం 2025కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతిపాదితమైన ఈ చట్టం ఉద్దేశాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేలా జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. 26-02-2026 నుండి 24-03-2026 వరకు "జన్ సంవాద్" పేరుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పవన్ కళ్యాణ్ చొరవతోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు

### అనకాపల్లి ఎమ్మెల్యే,జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమ సమన్వయకర్త కొణతాల రామకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)**

రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ చొరవతోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని అనకాపల్లి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమ సమన్వయకర్త కొణతాల రామకృష్ణ అన్నారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఒంగోలు వచ్చిన ఆయన బాలినేని శ్రీనివాసులురెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పరిణామాల పై ఇరువురు చర్చించుకున్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 26 నుంచి మార్చి 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అన్నదమ్ముల్లాగా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. గ్రామీణ వ్యవస్థ బలోపేతం దిశగా పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారు అని గ్రామాలకు పూర్వవైభవం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా బడ్జెట్లో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించారని తెలియజేశారు. రాష్ట్రంలో బలవంతమైన శక్తిగా జనసేన ఎదుగుతుందని పేర్కొన్నారు.సమన్వయ కమిటీల ద్వారా కూటమి ఐక్యత కోసం నిరంతరం పని చేస్తామని అన్నారు. పార్టీలో బాలినేనికి సముచిత స్థానం ఉంటుందని పవన్ కళ్యాణ్ మనసులో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రైనీ క్లాస్ నిర్వహించిన కమిషనర్



## కోడూరు వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 02)

ఒంగోలు నగర పాలక సంస్థలోని కౌన్సిల్ హాల్ నందు సోమవారం స్వచ్ఛ సర్వేక్షన్ 2025– 2026 సంబంధించి వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీలకు సోమవారం ఒంగోలు నగరపాలక కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన మెలకువలు గురించి సెక్రటరీలకు తెలియజేశారు. ముఖ్యంగా పట్టణంలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్స్, రోడ్స్ స్లీపింగ్ ట్రైనింగ్ క్లీనింగ్, పట్టణంలోని సిటీ, పిటిల నిర్వహణ, వెట్ వేస్ట్, డ్రై వేస్ట్ ఇలా నిర్వహణ పై సెక్రటరీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, ఎస్ఎస్ పిచ్చయ్య, ఎస్కె బాజ్జి, ఎం శ్రీనివాసరావు, వెంకటసుబ్బయ్య, డి శ్రీనివాసరావు, ఏఈ చాణిక్య, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దొరవారి సత్రం ఎస్ఐ జివి చౌదరి



(షణ్ముఖ వెలుగు, సూళ్ళూరుపేట, మార్చి 02) సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ని సోమవారం దొరవారి సత్రం ఎస్ఐ జీవీ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పీజీఆర్ఎస్‌కి ఐదు అర్జీలు తహశీల్దార్ జె ప్రభాకర్‌రావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 02)

రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరిం చేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అను సంధానంగా రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రీ సర్వే లో విస్తీర్ణం తప్పుగా నమోదు అయినందున సర్వే కొఱకు 4 అర్జీలు, ఎలి కాలువ గురించి 1 అర్జీ వచ్చినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ శేషాద్రి నాయుడు పాల్గొని అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ జె ప్రభాకరరావు తో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఎఇఓ అజయ్ బాబు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఎపిఓ లక్ష్మీ, ఏఈ రాణి, మండల అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంక్ క్లర్క్‌లుగా ఎంపికైన 'రేస్' ఇన్స్టిట్యూట్ విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 02)

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబిపిఎస్) సోమవారం ప్రకటించిన ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (రేస్) కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు వివిధ బ్యాంకులలో క్లర్క్ లుగా ఎంపికైనట్లు 'రేస్' సంస్థ గౌరవ సలహదారులు సయ్యద్ అబ్దుల్, ఖాదర్, జిలాని, సంస్థ డైరెక్టర్, బత్తుల లక్ష్మీనారాయణలు తెలిపారు.




రేస్ సంస్థలో శిక్షణ పొందిన పఠాన్ తాహూర్ (రోల్ నెంబర్ 1143005412) పంజాబ్ నేషనల్ బ్యాంక్, యలకపాటి హెప్సిబా (రోల్ నెంబర్ 1143013189) పంజాబ్ అండ్ సింథ్ బ్యాంకు, కురవటి వెంకటేష్ (రోల్ నెంబర్ 3263000787) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలలో కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ (సిఎస్ఏ)లుగా ఎంపికైనట్లు 'రేస్' ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను ఇన్‌స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ అభినందించారు. రేస్ ఇన్‌స్టిట్యూట్‌లో అత్యుత్తమ శిక్షణ, పరీక్షల నిర్వహణ, పరీక్షా పేపర్ల వివరణ, విశ్లేషణ తరగతులు క్రమం తప్పకుండ నిర్వహించడం వల్ల తాము ఉద్యోగం సాధించినట్లు విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రేస్ కోచింగ్ సంస్థ గౌరవ సలహాదారుడు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, రేస్ సంస్థ అధ్యాపకులు నాగేశ్వరరావు, సుబ్బయ్య, నర్సయ్య, కృపాచారి, సత్యనారాయణ, వెంకట్, ప్రదీప్, శ్రీనివాస్, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనారు.



# తిరునాళ్ళకు వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

## ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 02)

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 71వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ చుండూరి మురళిసుధాకర్, కార్యనిర్వహణ అధికారి ఎం తిమ్మా నాయుడు, జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు వేద పండితులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తిరునాళ్ల ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించి తిరునాళ్ళ కు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. క్యూ లైన్ ల ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులకు, ఆలయ నిర్వాహకులకు, పోలీసు అధికారులకు సూచించారు. అనంతరం గుండ్లకమ్మ పత్రిక సంపాదకులు సందిరెడ్డి కొండలరావు వెలువరించిన సింగరకొండ క్షేత్ర వైభవము పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





